Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 185 | ఆదివారం, మార్చి 17 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

Vindhya Health Care
Speciality Clinics & Laser Eye Hospital
Is CATARACT Blurring Your Vision ?
VISIT US TODAY!
Surgery Time is 10 Minutes or Less
Book Your Appointment
LANDLINE NO: 040-79636241, MOBILE : 9160854747
#13-94, 95, BESIDE JAAGRUTHI COLLEGE, MALAKAJGIRI, HYDERABAD.
DR. NAVANEETH SERVEY Cataract and Lasik Surgeon , Medical Retina Specialist
DR. TEJESWINI NESE M.B.B.S , (OSM), M.S.OBG (GANDHI) Gynaecologist, Obstetrician and Fertility Specialist
DR. RAHULKURAGANTI Orthopedic Surgeon

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో

కవితకు కస్టడీ

- వారం రోజుల ఇడి కస్టడీకి అనుమతి

న్యూఢిల్లీ,మార్చి16 తెలంగాణ వీణ : ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి ఎదుట ఈడీ అధికారులు హాజరుపరిచారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న అధికారులు.. రాత్రి సమయంలో ఢిల్లీ తరలించారు. రాత్రంతా ఈడీ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న కవితను.. శనివారం ఉదయం 11 గంటల సమయంలో.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో.. జస్టిస్ ఎంకే నాగ్ పాల్ బెంచ్ ఎదుట హాజరుపరిచారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనుమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరుచాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది.

బిఎస్పీకి రాజీనామా చేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మార్చి16తెలంగాణ వీణ : తెలంగాణ రాజకీయా ల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమ యం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస-బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బిఎస్పీని వీడడం సంచలనం కలిగించింది.

మోగిన ఎన్నికల నగారా

ఏపీ, తెలంగాణలో ఒకే రోజు ఎన్నికలు

7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
అదేరోజు ఫలితాల ప్రకటన
దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు

న్యూఢిల్లీ,మార్చి16తెలంగాణ వీణ : దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది.

RAJIV KUMAR
CHIEF ELECTION COMMISSIONER

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ దయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు.

సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

ఇచ్చిన ఆరు గ్యారెంటీల

అమలు చేసాం

రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే
వంద రోజుల పాలనే ఇందుకు నిదర్శనం
ప్రజలిచ్చిన తీర్పుతో ముందుకు సాగుతున్నాం
తమది ప్రజాప్రభుత్వం అని నిరూపించాం
తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే
కవిత అరెస్ట్ అంతా మోడీ, కెసిఆర్ డ్రామాలు
పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త నాటకం
వందరోజుల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి16తెలంగాణ వీణ : 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి.

మరోమారు

గెలుపు బిజెపిదే

నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ

నాగర్‌కర్నూల్,మార్చి16తెలంగాణ వీణ : కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుగ్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నెరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే.

తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్

ఎన్నికలు

మే 13న పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక

న్యూఢిల్లీ,మార్చి16తెలంగాణ వీణ : తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించనుండగా తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని సిఇసి రాజీవ్ కుమార్ వెల్లడించారు. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహంరణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది.లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు.

నూతన వధువు వరులను ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్



తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం జికే తండాలో గ్రామానికి చెందిన గుగులోతు హరి విజయ దంపతుల ద్వితీయ కుమార్తె శనివారం వివాహం మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది ఈ యొక్క వివాహ శుభ కార్యానికి హాజరైన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ నూతన వధువు వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బోళ్ళ విఠల్ సిరికొండ యాదగిరి శ్రీమంతుల రాజు అర్షం సతీష్ తదితరులు పాల్గొన్నారు

విజయ హై స్కూల్ లో ఘనంగా యూ కె జి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

GRADUATION DAY

VIJAYA HIGH SCHOOL
GRADUATION DAY

తెలంగాణ వీణ, కాప్రా: విజయ హై స్కూల్ లో యూ.కె.జి తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిరహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసారు చిన్నారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలని అన్నారు, అదే బాట లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విజయ హై స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కాప్రా మైనారిటీ సెల్ అధ్యక్షుడు బద్రుద్దీన్, పాఠశాల కరెస్పాండంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ కొప్పునూరి వీణా, ప్రిన్సిపాల్ వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు ఎం.వి.పద్మావతి, స్కూల్ ఉపాధ్యాయలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ను కలిసిన రెడ్డి జేఏసీ నేతలు

తెలంగాణవీణ , కాప్రా : తెలంగాణ రెడ్డి జేఏసీ నేతలు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు తెలంగాణ రెడ్డి జేఏసీనేతలు పైళ్ళ హరినాథ్ రెడ్డి,డీకే వసంత రెడ్డి, తుమ్మల మధుకర్ రెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, అజ్జుల కిషన్ రెడ్డిలు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు నిర్ణయంపట్ల ,వంద రోజుల పాలన పూర్తి అయిన సందర్భంగా సీఎంకు అభినందనలు తెలిపారు.రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ, భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించారు.రెడ్ల లలో నిరుపేద కుటుంబాల సంక్షేమం, ఉపాధి, పేద విద్యార్థు లకు విదేశీ విద్య, ఉద్యోగ అవకాశాల కల్పనకు రూపొందించాల్సిన ప్రణాళికలు, విధివిధానాలపై సీఎంతో చర్చించారు .

కల్వకుంట్ల కవిత అరెస్ట్ పై నిరసన వ్యక్తం చేసిన మాజి కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు

తెలంగాణ వీణ / ఉప్పల్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కి నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రామాంతపూర్ డివిజన్లలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ధర్నా, దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు.
హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ మెయిన్ రోడ్ మీద బైఠాయించి,కేంద్ర ప్రభుత్వం,ప్రధాని మోదీకి వ్యతిరేకంగా మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రధాని దిష్ఠి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముస్తాక్ , సినియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,సంపత్ రావు, సురం శంకర్, కొప్పు నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,బోసాని పవన్,శంకర్ అన్న ,శ్రీకాంత్ గౌడ్,రమేష్ ,మురళి ,మనీష్ మహేందర్ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,మద్దురి శ్రీనివాస్,అనంద్ కుమార్ ,రవి , మున్నా ,టోనీ , మహిళా నాయకులు స్వప్నా ,కుర్నా లక్ష్మి ,లక్ష్మి ,విజయలక్ష్మి ,సబితా తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు,

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసన,, చిలకనగర్ బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ వీణ / ఉప్పల్ చిలక నగర్ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత ని అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ చిలక నగర్ చౌరస్తా లో మోడీ దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్, గుడి మధుసూధన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి,కొల రవి, అకిటి బాల్ రెడ్డి, కొంపెల్లి రాజు, మాస శేకర్, సత్యరాజ్, సదానంద చారి, రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు...

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ఉప్పల్ రింగ్ రోడ్డులో దిష్టిబొమ్మ దహనం

తెలంగాణ వీణ / ఉప్పల్ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశం మేరకు ఉప్పల్ రింగ్ రోడ్డులో ఉప్పల్ డివిజన్ బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడంజరిగింది.
కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఒక మహిళను ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు రోజు అరెస్టు చేయడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల సంతోష్ అరటికాయల భాస్కర్ మేకల మధుసూదన్ రెడ్డి, ఈగ సంతోష్, అన్య బాలకృష్ణ, పూదూరి జితేందర్ మస్తాన్ భాయ్, పిల్లి నాగరాజ్, ముష్యంశ్రీనివాస్, గౌరిగి ఐలేష్, పంగరాజేశ్వర్ రెడ్డి, రాజు లింగాయత్, నవీన్ గౌడ్, మస్క సుధాకర్, నాయబ్ వెంకటేష్, మహిళా కార్యకర్తలు జీనాథ నస్రీన్ పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన ములకలపల్లి రాజేష్ ముదిరాజ్,

తెలంగాణ వీణ / ఉప్పల్ నన్ను ప్రోత్సహిస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.నాకు అధ్యక్ష పదివి రావడానికిసహకరించినటువంటి అన్న నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు. అదేవిధంగా నిన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి చేతుల మీదుగా అపోయింట్మెంట్ లెటర్ తీసుకోవడం జరిగింది.వారికి నా ప్రత్యేక ధన్యవాదములు డివిజన్ లో ని ప్రతి కార్యకర్తను అందరిని కలుపుకొని ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం లో అందరి ని మమేకం చేసుకొని కార్యక్రమలు చేస్తానని తెలియచేస్తున్నను,రాబోయే ఎలక్షన్ లో పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు అహోర్నిషాలు కృషి చేస్తానని తెలియజేస్తున్న. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

పార్క్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

తెలంగాణవీణ, కాప్రా కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని తెలంగాణ దశాబ్ది పార్క్ పనులను శనివారం స్థానిక శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. పార్కు పనులను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పార్కులను కాలనీవాసులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

థీమ్ పార్క్ ను ప్రారంభించిన కార్పొరేటర్ ... చర్లపల్లి డివిజన్ లోని థీమ్ పార్కును కార్పొరేటర్ బొంతు శ్రీదేవి శనివారం ప్రారంభించారు. విశాలమైన 3875 గజాల స్థలం లో రూ. 1.45 లక్షల వ్యయంతో థీమ్ పార్కును నిర్మించారని తెలిపారు. స్థానిక కాలనీవాసుల ఆరోగ్య దృష్ట్యా ప్రతి ఒక్కరూ పార్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు హార్టికల్చర్ సూపర్ వైజర్ అజయ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి బండారు శ్రీవాణి వెంకట్రావు

GHMC
ZONAL COMMISSIONER

తెలంగాణ వీణ / ఉప్పల్ రామంతపూర్ డివిజన్ అభివృద్ధి కార్య క్రమాలలో భాగంగా సాంక్షన్ అయి పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ఎలక్షన్ కోడు వచ్చిందని సాంక్షన్ అయినా పనులు, శంకుస్థాపన చేసిన పనులను పెండింగ్లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, జోనల్ కమిషనర్ స్పందిస్తూ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మ రెడ్డి ఉషారాణి దంపతులు

తెలంగాణ వీణ / ఉప్పల్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు శ్రీశ్రీశ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్న బోడుప్పల్ నగరపాలక సంస్థ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఉషారాణి దంపతులు వారి కుటుంబ సభ్యులు స్వామివారి దర్శించుకున్న అనంతరం స్వామివారి సేవలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి గుట్ట సూపర్డెంట్ సురేందర్ రెడ్డి వేద పండితులు తాండూరి వెంకటాచార్యులు గుట్ట స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, మార్చి 17 2024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..

జనరల్

NEWS

చాకలి ఐలమ్మ విగ్రహ అవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి

తెలంగాణ వీణ / ఉప్పల్ రామాంతపూర్ డివిజన్ రజక సేవా సంగం లో ఎర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ అవిష్కరణ కార్యక్రమం లో గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు పాల్గోన్నారు, ఈ కార్యక్రమం లో రజక సేవా సంగం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగమయ్య, కమిటి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్ ,చాంద్ పాషా ,బోసాని పవన్ , మద్దురి శ్రీనివాస్ ,శ్రీకాంత్ గౌడ్,రత్నం,అనంద్ ,ఆపిల్ శ్రీనివాస్ ,మహిళా నాయకురాలు స్వప్నా ,కుర్నా లక్ష్మి ,లక్ష్మి ,సబితా తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు ....

నాగారం మున్సిపల్ అభివృద్ధికి చర్యలు - చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

తెలంగాణవీణ, కీసర
నాగారం మున్సిపాలిటి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు. శనివారం మున్సపల్ పరిధిలోని పలు వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వార్డ్ నెంబరు 5 లోని బౌద్ధ నగర్ లో మున్సిపల్ జనరల్ ఫండ్స్ రూ.5 లక్షలతో నిర్మించిన పార్క్ ప్రహరీ గొడపనులను, 18వ వార్డు ఒల్డ్ వీల్లెజ్ లో రూ. 3 లక్షలతొ చెపట్టే సీసీ రోడ్డు పనులకు , 19వ వార్డులోని అరవింద్ నగర్ కాలనీలో రూ. 13.3 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులను, ఒల్డ్ వీల్లెజ్ లో రూ. 3 లక్షలతో చేపట్టే డ్రైనేజీ పనులకు ఛైర్మన్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని అన్నివార్డుల్లో నెలకొన్న సమస్యలన్ని దశల వారిగా పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు అన్నం రాజు లావణ్య శ్రీనివాస్ , సుర్వి శ్రీనివాస్ గౌడ్ , పంగ హరి బాబు, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కవిత అరెస్ట్ కు బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

తెలంగాణవీణ, కాప్రా
భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం రాధిక చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఐటి, ఈడి, సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ, ఈడి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార్ స్వామి, మహిళా అధ్యక్షురాలు కైప శిరీష రెడ్డి, బాలరాజు,లక్ష్మీనారాయణ, షేర్ మనెమ్మ, రహీం, సత్యనారాయణ, ఆనంద్ చారి, సింగారపు రాజు, మాట్లగిరి ఉట్ల మొగులయ్య, గుమ్మడి రాజు యాకయ్య, గడ్డం శీను, గోలి శీను, పంతులు నరసింహ, రమాదేవి, సత్తమ్మ, ప్రకాష్, ఉపేందర్, దుర్గ, సరిత, రాజి రెడ్డి, భాస్కర్, వేణు, పరంధామయ్య, భూపతి రెడ్డి సాయి లోక్ ప్రకాష్, పిట్టల రాజు, చిన్నా రావు, హరినాథ్ రెడ్డి,ఉపేందర్, చిన్న యాదవ్ లు పాల్గొన్నారు

భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ప్రచార హెూర్డింగ్ ఆవిష్కరణ

AIYF
షహీద్ భగత్ సింగ్
రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల
93వ వర్ధంతిని
జయప్రదం చేద్దాం
23 March 2024
ALL INDIA YOUTH FEDERATION
TELANGANA STATE COUNCIL

తెలంగాణ వీణ, కాప్రా : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మోసాల మోడీని ఇంటికి సాగనంపుదామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర పిలుపుని చ్చారు. భగత్ సింగ్, ొాజ్ గురు, సుఖ్ దేవ్ ల 91వ వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ లోని, సత్య నారాయణ రెడ్డి భవన్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన ప్రచార హెూర్డింగ్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రధాని దేశ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసారని, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. 75సంవత్సరాలు గడిచినా ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక వసతులు ఎందుకు కేటాయించలేకపోతున్నారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధి అంటే మతాల మధ్య చిచ్చుపెట్టడమేనా అని వారు మోడీని ప్రశ్నించారు. దేశ ప్రధాని ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ వనరులను యథేచ్ఛగా కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేశారని ఆరోపించారు. అందుకే మోసాల మోడీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలోనే భగత్ సింగ్ దేశానికి బ్రిటిష్ ముష్కరులతో పోరాడి స్వాతంత్ర్యం తీసుకువస్తే, మోడీ ప్రజలను మోసం చేయడంలో, ప్రజల మధ్య చీలికలు తేవడంలో సిద్ధహస్తుడయ్యాడని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్,నేతలు కళ్యాణ్, అరుణ్, సాహిత్, కిరణ్, మధు, సల్మాన్పాల్గొన్నారు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును ఖండిస్తూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకుల నిరసన

తెలంగాణ వీణ/బాచుపల్లి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సి శంభిపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పిలుపు మేరకు షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.బిఆర్ఎస్ నేత కోలన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రేరేపిత కేసులపై సుప్రీం కోర్టులో కేసులు విచారణలో ఉండగానే ఈడి అధికారులు కుట్రపూరితంగా అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా మహిళా సాధికారత కోసం పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న మహిళా నాయకురాలిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బిఆర్ఎస్ కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు మరియు కుత్బుల్లాపూర్ నియోజిక వర్గ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో గతంలో వలె తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు

తిరుమల, 2024 మార్చి 16: స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు నిబంధనల ప్రకారం శ్రీవారి దర్శనం, వసతి. టీటీడీ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు శనివారం నుండి తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్దేశించిన విధివిధానాల మేరకు దర్శనం, వసతి కల్పిస్తారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏ రకమైన వసతి, దర్శనాలకు కూడా సిఫారసు లేఖలు స్వీకరించబడవు.కావున భక్తులు మరియు విఐపిలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

ఎన్‌డిప నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు

తిరిగి వస్తామంటే కాదన లేదు

టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు

పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా

న్యూఢిల్లీ,మార్చి16: టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,-తెలుగు దేశం -జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ-జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా(ఒపతిబిరబరజీ) చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు. ఈ అంచనా మీదే ఎంపీలు ఓటేస్తారు. వైఎస్సార్ సీపీ మాకు అన్ని సందర్భాల్లోనూ అనుకూలంగా ఓటేయలేదు. మూడు సార్లు మా విధానాలను వ్యతిరేకించింది. ఓటింగుకు దూరంగా ఉంది. రాజకీయ పార్టీల మద్దతుతో పొత్తులు ఏర్పడవు. విధానాల పరంగానే ఏర్పడతాయని బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యానించారు. 2018లో టీడీపీ.. ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటూ.. ధర్మ పోరాటాల పేరుతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఢిల్లీ వేదికగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య స్నేహ పూరిత వాతావరణం దెబ్బతింది. అప్పటి వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న టీడీపీ ఎంపీలు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలు రాజీనామా చేశారు.ఈ క్రమంలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోరు సాగించింది. ఆ ఎన్నికల్లో 3 పార్లమెంటుస్థానాలకు, 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అయితే.. ఆరేళ్ల తర్వాత.. తిరిగి ఇరు పార్టీలకు మధ్య సంధి ఏర్పడింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేనలు కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే టీడీపీ 144 అసెంబ్లీ, 17 పార్లమెంటు సీట్లు తీసుకోగా, బీజేపీ 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలు తీసుకుంది. ఇక, పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలు దక్కాయి.

తెలంగాణలోని నిగూఢ రత్నాలు..

ఈ 8 దర్శనీయ ప్రాంతాలు..!

హైదరాబాద్: కరోనా మహమ్మారి కారణంగా గత రెండేండ్ల నుంచి సరదాగా విహారయాత్రలు, తీర్థయాత్రలు చేసేవాళ్ల సంఖ్య తగ్గిపోయింది. అయితే, ప్రస్తుతం వైరస్ కట్టడి కోసం వ్యాక్సిన్‌లు సమృద్ధిగా అందుబాటులోకి రావడంతో మళ్లీ పర్యటనలు ఊపందుకుంటున్నాయి. కానీ, మునుపటికి ఇప్పటికి ప్రాధాన్యతలు మారాయి. కరోనా భయాల నేపథ్యంలో జనం గతంలోలా సుధూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇష్టపడటంలేదు. దగ్గరి ప్రాంతాలనే ఎంచుకుంటున్నారు. కాబట్టి తెలంగాణలో ఇప్పటికీ చాలామందికి తెలియని రత్నాలవంటి 8 దర్శనీయ ప్రాంతాల గురించి ఇక్కడ తెలియజేస్తున్నాం.



మల్లారం ఫారెస్టులోని 145 కోట్ల ఏండ్ల నాటి అతిపురాతన శిల..

మల్లారం ఫారెస్ట్

ఇది ఉరుకులు, పరుగుల పట్టణజీవనశైలికి దూరంగా నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది. అనువైన రవాణా సౌకర్యం కూడా కలిగిన ఈ ప్రాంతానికి హైదరాబాద్ నగరం నుంచి కేవలం 200 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఫారెస్ట్ ట్రెక్కులు, ప్రసిద్ధ బౌద్ధ దేవాలయాలు, వ్యూపాయింట్ టవర్ ఇక్కడి ప్రత్యేక ఆకర్షణలు. అంతేగాక వలస పక్షులు, జంతువులు 145 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శిల మనలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్తాయి. ఆదిమకాలపు పరిసరాలు, స్వచ్ఛమైన గాలి, పక్షుల కిలకిలారావాలు మనలను మంత్రముగ్ధులను చేస్తాయి. ప్రకృతి ప్రేమికులకు ఇంతకంటే ఇంకేం కావాలి%ా?

యెల్లేశ్వరగట్టు ద్వీపం

ఈ చూడచక్కని యెల్లేశ్వరగట్టు ద్వీపం నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్‌లో ఉన్నది. ఈ ద్వీపం మర్మ ద్వీపంగా ప్రసిద్ధి చెందింది. నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్స్ మధ్యలో ఉన్న ఈ ద్వీపం చూపరులను ఆకట్టుకుంటున్నది. చాలాకాలంగా మరుగునపడిన ఈ ద్వీపానికి హైదరాబాద్ నుంచి మూడు గంటల్లో చేరుకోవచ్చు. దూరం 169 కిలోమీటర్లు. ఈ ద్వీప శిఖరానికి బోటు సౌకర్యం ఉంటుంది. అక్కడ ఒకరాత్రి బసచేయడం వర్ణించలేని అనుభూతి. రూ.1500 చెల్లిస్తే మత్స్యకారులు అక్కడికి తీసుకెళ్తారు. రాత్రి బస అక్కర్లేదనుకునేవారు రూ.200 టికెట్‌తో వెళ్లిరావచ్చు.

జన్నారం ఫారెస్ట్

ప్రకృతి రమణీయమైన ఈ అభయారణ్యాన్ని సందర్శించేందుకు శీతాకాలం అనువైనది. ఇక్కడ అటవీ జీవరాశులను వీక్షించడానికి జీప్ సఫారీల వంటి సౌకర్యాలు ఉంటాయి. అడవుల్లోని అరుదైన జంతువులను చూడటానికి బస వసతి కూడా ఉంటుంది. హైదరాబాద్ నుంచి 290 కి.మీ దూరం, నిర్మల్ నుంచి 80 కి.మీ. దూరం ఉంటుంది. అక్కడి నుంచి 50 కి.మీల దూరంలో కడెం ప్రాజెక్టు ఉంటుంది. కడెం నుంచి మరో మరో 30 కి.మీ.లు ప్రయాణిస్తే జన్నారానికి చేరుకోవచ్చు.

దేవరకొండ కోట

రాష్ట్రంలో అద్భుతమైన నిర్మాణ సౌందర్యంగల, నిగూఢ రత్నాలు కలిగిన అపురూప కట్టడంగా దేవరకొండ కోటను చెప్పవచ్చు. నల్గొండలోని దేవరకొండ అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ కోట ఉన్నది. కోటలోని ప్రతి మూలలో అక్కడి పాలకుల ధైర్యసాహసాలు, పోరాట పటిమలు, విజయాలకు సంబంధించిన గాథలు కనిపిస్తాయి. ఇవన్నీ సందర్శకులను చారిత్రిక పుటల్లోకి తీసుకెళ్తాయి. ఈ కోటపై నుంచి పరిసరాల్లోని ఏడు కొండలను, భారీ బండరాళ్లను, దట్టమైన అడవిని దర్శించవచ్చు. హైదరాబాద్ నుంచి 117 కిలోమీటర్ల దూరంలో ఈ కోట ఉన్నది. నాగార్జునసాగర్ దారిగుండా మూడు గంటల్లో చేరుకోవచ్చు. నల్లగొండ టౌన్ నుంచి కేవలం గంట సమయం మాత్రమే పడుతుంది.

నగునూరు కోట

రాష్ట్రంలోని కాకతీయ రాజవంశానికి చెందిన అత్యంత ముఖ్యమైన కోటలలో నగునూరు కోట కూడా ఒకటి. ఈ కోట 12వ, 13వ శతాబ్దాలకు చెందిన పలు ఆలయాలకు నిలయం. కోట లోపల కల్యాణి, చాళుక్య, కాకతీయుల కాలం నాటి అనేక శిథిలమైన దేవాలయాలు ఉన్నాయి. మధ్యయుగకాలంలో ఈ కోట రాజకీయ, మతపరమైన కార్యక్రమాలకు కేంద్రంగా విలసిల్లినదని ఇక్కడ లభించిన శాసనాలను బట్టి తెలుస్తున్నది. ఈ నగునూరు కోట జగిత్యాల పట్టణానికి సమీపంలో ఉన్నది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి 61 కిలోమీటర్ల దూరంలో, జగిత్యాల దాదాపు 11 కి.మీ దూరంలో ఉన్న ఈ కోటకు రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు.

ఖిలా ఘన్‌పూర్

ఖిలా ఘన్‌పూర్ రాష్ట్రంలోని అత్యంత చారిత్రకత కలిగిన ప్రదేశాలలో ఒకటి. మహబూబ్‌నగర్ సమీపంలో ఉన్న ఈ కోట గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మీరు మీ విలువైన సమయాన్ని ప్రకృతి అందాల నడుమ ప్రశాంతంగా గడుపాలని చూస్తున్నట్లయితే.. తప్పక అన్వేషించాల్సిన ప్రదేశం ఇదే. కింద నుంచి ఈ కోటపైకి వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతుంది. కోటపైకి ఎక్కేసరికి బాగా అలసిపోయినప్పటికీ.. దానిపై నుంచి అందమైన ప్రకృతిని వీక్షించగానే మీ అలసట మటుమాయం అవుతుంది. కోటపై నుంచి ఘన్‌పూర్ చెరువు కడు సుందర దృశ్యంగా కనిపిస్తుంది.

గౌతమేశ్వరాలయం

మంథనిలోని ఈ గౌతమేశ్వర ఆలయం గొప్ప చారిత్రకమైన పురావస్తు, మతపరమైన ఆధారాలకు సాక్షీభూతంగా నిలిచింది. ఈ ఆలయం వేద అభ్యాసానికి పురాతన ఉదాహరణగా పరిగణించబడుతున్నది. నాడు అందంగా చెక్కబడిన ఈ ఆలయం ఇప్పుడు శిథిలావస్థకు చేరిన గోడలు, చెట్ల పొదలు కమ్మిన శిల్పాలతో శిథిలావస్థలో ఉన్నది.

పాకాల చెరువు

పాకాల చెరువు క్రీ.శ.1213 నాటిది. ఇది పూర్తిగా ఈ మానవ నిర్మిత సరస్సు. అభయారణ్యం లోపల ఉన్నది. ఈ చెరువు వీక్షణం ఒక కొత్త అనుభూతినిస్తుంది. అక్కడికి చేరుకోగానే మీకు ప్రకృతి రమణీయమైన మలుపుల రోడ్లు, అంతులేని విశాలమైన పచ్చని ప్రదేశాలు, రోడ్‌సైడ్ స్టాల్స్, స్నేహపూర్వక మనుషులు స్వాగతం పలుకుతారు. ఈ చెరువును పూర్తిగా వీక్షించాలంటే రూ.300 ఇచ్చి బోట్‌లో వెళ్లవచ్చు. అక్కడి వెళ్లేవారికి పాకాలలోని హరిత హోటల్‌లో వసతి సౌకర్యం కూడా ఉన్నది. ఈ చెరువుకు చేరుకోవడానికి హైదరాబాద్ నుంచి నాలుగు గంటలు, వరంగల్ నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది.

పెయింటింగ్ లెహంగా.. కొంచెం వెస్ట్రన్ స్టైల్‌లో..!

వేడుక అయినా అమ్మాయిలకు వెంటనే గుర్తుకు వచ్చేది లెహంగా! పూర్తి సంప్రదాయంగా కాకుండా... కొంచెం వెస్ట్రన్ స్టైల్ కూడా మిక్స్ అవాలని కోరుకుంటారు. అందుకు సరైన ఎంపిక ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తో ముస్తాబు చేసిన ముచ్చటైన లెహంగా!! దినచర్యలో భాగంగా ఉదయాన్నే పూలను సేకరించే చేతులు, అందంగా అలంకరించుకుంటున్న అతివలు, ఆనంద నృత్యకేళీ, అంబారీ యాత్ర... బొమ్మలా కనిపించే అమ్మాయిల లెహంగా పైన రూపుదిద్దుకున్న అందమైన ఈ బొమ్మలు మరింత ఆకర్షణీయంగా చూపులను కొల్లగొడుతున్నాయి. సంప్రదాయ వేడుకలకు, వెస్ట్రన్ గెట్ టు గెదర్‌లకు మరిన్ని వన్నెలను అద్దుతున్నాయి. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో వచ్చిన కొత్త నైపుణ్యాలు, మరిన్ని డిజైన్లు లెహంగాలను మరింత వైభవంగా అలంకరిస్తున్నాయి. ఎంబ్రాయిడరీ-పెయింటింగ్ కాంబినేషన్‌లోనూ వచ్చే డిజైన్లు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.

రూ.99కే గూగుల్ ప్లే పాస్.. దీని వల్ల ఏంటి ఉపయోగం?

ఈరోజుల్లో స్మార్ట్‌ఫోన్లు వాడనివాళ్లు చాలా తక్కువ. రోజురోజుకూ స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. మన దేశంలో ఆండ్రాయిడ్ ఫోన్లనే ఎక్కువగా జనాలు వాడుతారు. ఎందుకంటే ఆ ఫోన్లే చీప్ అండ్ బెస్ట్. ఐఫోన్ కొనాలంటే వేలకు వేలు వెచ్చించాల్సిందే. ఐఫోన్ ఐవోఎస్‌తో పని చేస్తుంది. ఇతర స్మార్ట్‌ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ ఓఎస్‌తో నడుస్తాయి. ఆండ్రాయిడ్ యాప్స్‌ను గూగుల్ ప్లేస్టోర్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది.అందులో కొన్ని ఫ్రీ యాప్స్ ఉంటాయి. మరికొన్ని ప్రీమియం యాప్స్ ఉంటాయి. ప్రీమియం యాప్స్ కొనుగోలు చేయాలంటే కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మరికొన్ని యాడ్స్ ఫ్రీ యాప్స్ కూడా ఉంటాయి. దానికోసమే.. గూగుల్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. 2019లోనే యూఎస్‌లో ఈ సర్వీస్ అందుబాటులోకి రాగా.. భారత్‌లో తాజాగా ఈ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది.దాన్నే గూగుల్ ప్లే పాస్‌గా పిలుస్తారు. దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి నెల వారీ ప్లాన్స్ ఉంటాయి.. వార్షిక ప్లాన్స్ ఉంటాయి. నెలకు రూ.99 లేదా.. సంవత్సరానికి రూ.889 చెల్లించాల్సి ఉంటుంది. గూగుల్ ప్లే పాస్‌కు సబ్‌స్క్రైబ్ చేసుకున్నాక.. వివిధ యాప్స్, గేమ్స్‌కు కేవలం ఈ పాస్ ఉన్నవాళ్లకే యాక్సెస్ ఉంటుంది. స్పోర్ట్స్, పజిల్స్, యాక్షన్ గేమ్స్ లాంటి వాటి యాక్సెస్ ఉంటుంది. పాపులర్ గేమ్స్ అయిన జంగిల్ అడ్వెంచర్స్, వరల్డ్ క్రికెట్ బ్యాటిల్ 2, మాన్యుమెంట్ వ్యాలీ లాంటి యాప్స్‌ను ఈ పాస్ ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చు.

కాసులు కురిపిస్తున్న కరివేపాకు

ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం

తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభం

ఒకటిన్నర ఎకరాల్లో కరివేపాకు, కొత్తిమీర, మెంతెం కూర సాగు

ఆదర్శంగా నిలుస్తున్న జంగం జగదీశ్

బొంరాస్‌పేట: తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయొచ్చన్న ఆలోచన తక్కువ మంది రైతుల్లో ఉంటుంది. మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ జంగం జగదీశ్ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ సాగు చేస్తూ లాభాలను గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. జగదీశ్‌కు హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి పక్కన రెండున్నర ఎకరాల పొలం ఉన్నది. 2019 మే నెలలో బోరు వేస్తే ఐదు అంగుళాల నీళ్లు పడ్డాయి. సమృద్ధిగా ఉన్న నీటితో రెండున్నర ఎకరాల్లో లాభాలు వచ్చే కరివేపాకు పంటను సాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఏడాది జూలై నెలలో రూ.15 వేలతో 40 కిలోల కరివేపాకు విత్తనాలను కొనుగోలు చేసి 30 గుంటల పొలంలో విత్తాడు. పొలం దున్ని విత్తనాలు వేసే వరకు రూ.50 వేలు ఖర్చయ్యాయి. సంకరజాతి విత్తనాలు కావడంతో ఆరు నెలల తరువాత 2020 జనవరిలో కరివేపాకు చెట్లు పెరిగాయి. జనవరి నుంచి నేటి వరకు కరివేపాకుతో రోజుకు రూ.వెయ్యి సంపాదిస్తున్నాడు. కరివేపాకు రెమ్మలను కట్టలుగా కట్టి తాండూరు, కొడంగల్, పరిగి పట్టణాలకు వెళ్లి రూ.2లకు ఒక కట్ట చొప్పున వ్యాపారులకు అమ్మి వస్తున్నాడు. కరివేపాకుతో ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం వచ్చిందని జగదీశ్ తెలిపాడు. ఒకసారి విత్తనాలను నాటితే 25 సంవత్సరాల వరకు చెట్ల నుంచి కరివేపాకు తీసుకోవచ్చని పేర్కొంటున్నాడు. నీటి వినియోగం కూడా చాలా తక్కువని, వేసవి, చలి కాలంలో పదిహేను రోజులకు ఒకసారి నీళ్లు పెడితే సరిపోతుందని చెప్పాడు. వర్షాకాలంలో కురిసే వర్షంతోనే కరివేపాకు పెరుగుతుందని తెలిపాడు. తరుచూ కలుపు తీస్తూ, పురుగు రాకుండా మందులు పిచికారీ చేస్తూ మొక్కలను జాగ్రత్తగా కాపాడుతున్నానని వివరించాడు.

లవ్ మ్యారేజి చేసుకోవాలని అనుకుంటున్నారా?

ఇక్కడి అమ్మాయిల ఓపెన్ ఆఫర్

'మా గ్రామంలోని అందమైన, చలాకీ అమ్మాయిలకు పనిమంతులైన పెండ్లి కొడుకులు కావలెను. మీ నైపుణ్యం, తెలివితేటలు ఉపయోగించి ఇక్కడి అమ్మాయిలను ప్రేమించి పెండ్లి చేసుకునే సదుపాయం కూడా కలదు. ఏదో పేరుకు మాత్రమే ప్రేమిస్తే సరిపోదు.. ఇరుపక్షాలు ఒప్పుకొంటేనే వివాహం. అయితే, ఆ తర్వాత మా గ్రామంలో ఉండేందుకు మాత్రం అబ్బాయిలకు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి' అంటూ ఆ మధ్య ఓ ప్రకటన హోరెత్తింది. ఆసక్తికరంగా ఉంది కదూ! అయితే, చదవండి.

ఉదయం పదింటికి నిద్రలేచి, బెడ్ కాఫీ తాగి, స్నానం చేసి.. ఆ తర్వాత పనులు చూసుకునే రకం కాదు అక్కడి అమ్మాయిలు. కోడి కూతతో మేల్కొంటారు. పలుగూ పార పట్టుకొని పొలానికెళ్తారు. ఉదయమంతా పొలం పనులు చూసుకొని, మధ్యాహ్నం చదువుకుంటారు. సాయంత్రం మళ్లీ చిన్నచిన్న పనులుంటే పూర్తిచేసుకొని చర్చికి వెళ్తారు. 'మదర్ హౌస్'లో తోటి యువతులతో పాటలు పాడుతూ, కథలు చెప్పుకొంటూ సరదాగా కాలక్షేపం చేస్తారు. మంచీచెడ్డ మాట్లాడుకుంటారు. కుటుంబానికి, బంధాలకు, బంధుత్వాలకు చాలా మర్యాద ఇస్తారు. పొలం పనికి వెళ్తారు కదా.. నల్లగా, చామనఛాయతో ఉంటారేమో అనుకోకండి. అప్సరసలకు తీసిపోరు. దేవకన్యలను తలపించే దేహాలు వారివి. ముట్టుకుంటే కందిపోయే రకం. అలాంటి అమ్మాయిలు సరైన జోడీ కోసం వెతుకుతున్నారు. మీరింకా బ్రహ్మచారులా? పెండ్లీడు వచ్చిందా? విదేశీ అమ్మాయిలను ప్రేమించి సంప్రదాయబద్ధంగా పెండ్లి చేసుకునే కోరిక ఉందా? అయితే బ్రెజిల్‌లోని నోయివా డొ కోర్డెరో వెళ్లండి.

ఇదీ ఆ ఊరి కథ..

బ్రెజిల్‌కు చెందిన మారియా సెన్హోరిన్హా 1891లో ఓ వ్యక్తిని ప్రేమించింది. అయితే అతనికి అప్పుడే పెండ్లి చేసుకునే ఉద్దేశం లేదు. అయినా బలవంతంగా మనువాడింది. ఆ చర్యతో మారియాను బంధువులు, చర్చి పెద్దలు బహిష్కరించారు. డొ కోర్డెరో గ్రామానికి వచ్చింది నోయివా. అక్కడే స్థిరపడింది. అనంతరం పురుషాధిక్యత లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. ఆ ప్రయత్నంలో విజయవంతం అయింది. అయితే, 1940లో వారి విధానాలు నచ్చని ఓ పాస్టర్ అక్కడ ఓ చర్చిని స్థాపించాడు. తర్వాత ఓ సొసైటీని ఏర్పాటుచేశాడు. ఆ గ్రామ మహిళలకు కొన్ని పరిమితులు విధించాడు. వాటివల్ల వారు మరింత పేదవారిగా మారారు. దీంతో ఆ చర్చిని కూలగొట్టి, తమకు నచ్చిన విధంగా మరో చర్చిని నిర్మించారు అక్కడి మహిళలు. తమకంటూ కొన్ని ఆచారాలు, పద్ధతులు, నిబంధనలు పెట్టుకున్నారు. వాటిని అతిక్రమించడానికి వీలు లేదు.

మూడు షరతులు..

ఇక్కడి అమ్మాయిలను పెండ్లి చేసుకోవాలంటే.. ముఖ్యంగా మూడు షరతులు. ఏ ఒక్కటి అతిక్రమించినా మళ్లీ ఇంటిబాట పట్టాల్సిందే. ఇంతకీ ఆ కండిషన్లు ఏమిటంటే? ఒకటి.. వంట. రెండు.. అంట్లు తోమడం, బట్టలు ఉతకడం. మూడు.. టాయిలెట్ కడగడం. 'ఓసోస్! అదెంత పని. అవన్నీ మాకు వచ్చు కదా' అంటారేమో.. ఆ మూడింటినీ మీ ఒంట్లో సత్తువ ఉన్నంత కాలం చేయాలి. అక్కడి అమ్మాయిలు స్వతంత్రులు. ఏ పనిచేసినా ఆలూమగలు కలిసే చేయాలి. లింగ భేదం ఉండదు. ఏ బాధ్యతైనా సమానంగా పంచుకోవాల్సిందే. అమ్మాయి వంట చేస్తే, అబ్బాయి కూరగాయలు తరగాలి. అబ్బాయి వంట చేస్తే అమ్మాయిలు స్వచ్ఛందంగా కాయగూరలు తరుగుతారు. ఎన్ని బట్టలున్నా ఇద్దరూ కలిసే ఉతకాలి. టాయిలెట్ క్లీనింగ్ బాధ్యత మాత్రం అబ్బాయిలదే. స్వేచ్ఛగా బతకడం వారికి పుట్టుకతో వచ్చిన హక్కు. అలా అని విశృంఖలత్వం ఉండదు. ఎవరికి ఎవరూ యజమాని కాదు. మరొకరికి బానిసలు కానేకారు. సమానత్వం వారి నినాదం.

శ్రమైక జీవనం..

నోయివా డొ కోర్డెరో గ్రామంలోని అమ్మాయిలు స్వేచ్ఛాజీవులు. వారి జీవన విధానంఆసక్తికరం. అక్కడ ఏ అమ్మాయి ఇల్లు కట్టుకోవాలనుకున్నా.. మిగతావారంతా ఆ పనిలో పాల్గొంటారు. వ్యవసాయమే వీరి జీవనాధారం. పొలంలో తలో పనిచేస్తారు. పంట పండించడం మొదలు, ఫలసాయాన్ని 60 మైళ్ల దూరంలోని మార్కెట్‌కు తరలించడం వరకూ ఒకరికొకరు సాయపడుతుంటారు. ఉపాధి కోసం సొంత వ్యాపారాలూ ప్రారంభించారు. అయినా సరే, వేకువజామునే లేచి పొలాలకు వెళ్తారు. స్వీట్‌కార్న్, మిరియాలు, బెండకాయలు, చింత పండు ప్రధాన పంటలు. పరస్పర ప్రేమ, గౌరవం, అందమైన కుటుంబం.. ఆ మగువల ఆశలు! ఆ కలల్ని నిజం చేస్తామని మాటివ్వగలిగితే.. కల్యాణ ప్రాప్తిరస్తుః!

విమెన్స్‌డే సందర్భంగా జొమాటో సరికొత్త నిర్ణయం.. మహిళా

ఉద్యోగులకు కుర్తా యూనిఫాం

హైదరాబాద్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమా టో సరికొత్త నిర్ణయం తీసుకుంది. సంస్థలో పనిచేస్తున్న డెలివరీ విమెన్‌కు కొత్త డ్రెస్ కోడ్‌ను ప్రకటించింది.

వారికి సౌకర్యంగా ఉండేందుకు టీషర్ట్‌కు బదులు కుర్తాలను అందించింది. ఇకపై యూనిఫాంలో భాగ ంగా కచ్చితంగా టీషర్ట్ ధరించాలనే నియ మం ఏమీ లేదని స్పష్టం చేసింది. టీషర్ట్‌కు బదులు ఎరుపు రంగు కుర్తాను ఎంచు కోవచ్చని వెల్లడి ంచింది .చాలా మంది మ హిళా డెలివరీ ఉద్యోగులు టీషర్ట్ అసౌ కర్యంగా ఉందనే అభిప్రాయం వ్యక్తం చేయ డంతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు సంస్థ తెలి పింది. ఈ మేరకు మహిళా ఉద్యోగులు కొత్త యూనిఫాం ధరించి ఫొటో షూట్‌లో పాల్గొ న్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసి ంది. కొత్త యూ ఫాంపై మహిళా ఉద్యో గులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జొ మాటో నిర్ణయంపై పలువురు నెటిజన్లు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు.

టోకెన్లు లేని భక్తులకు 18

గంటల్లో శ్రీవారి దర్శనం

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు దివ్యక్షేత్రానికి తరలివస్తున్నారు. దీంతో 15 కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధి కారులు వివరించారు.నిన్న స్వామివారిని 63, 831 మంది దర్శించుకోగా 25,367 మంది భక్తులు తలనీలాలు సమర్ ్పంచు కు న్నారు. భక్తులు సమర్పించుకున్న కాను కల ద్వారా హుండీ ఆదాయం రూ.3.36 కోట్లు వచ్చిందన్నారు.పురుషామృగ వాహ నంపై సోమస్కందమూర్తి విహారంతిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కామాక్షి సమేత సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై పురవీధుల్లో విహ రించారు. అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు.

తిరుమలలో ఆ నాలుగు రోజులు ఆర్జిత సేవలు రద్దు

తిరుమల : శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సందర్భంగా తిరుమలలో నాలుగురోజుల పాటు పలు సేవలను రద్దు చేశారు. మార్చి 20 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న తెప్పోత్సవాల సందర్భంగా మార్చి 20, 21 వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 22, 23, 24వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వివరి ంచారు.తొలిరోజు మార్చి 20న శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామ చంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణి మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేయనున్నారని వెల్లడించారు.

వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే

మెదక్ : ఏడుపాయల జాతర సందర్భంగా వనదుర్గ భవాని అమ్మవారిని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శనివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ఆర్థిక భరోసా అందట్లేదు..

మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు సవాల్‌గా ఫండింగ్

న్యూఢిల్లీ : ఆర్థిక స్వేచ్ఛ, సాధికారతల కోసం పోరాడుతున్న మహిళలు.. ఆంత్రప్రెన్యూర్స్‌గా రంగంలోకి దిగుతున్నారు. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా దాదాపు అన్ని రంగాల్లోనూ అడుగిడుతున్నారు. అయితే ఇప్పుడు వీరందరికీ ఓ ప్రధాన సవాల్ ఎదురవుతున్నది. మదుపరుల విశ్వాసాన్ని చూరగొనడం, వారి నుంచి నిధుల సమీకరణ పొందడంలో అనేక అడ్డంకుల్ని చవిచూస్తున్నారు.దీంతో ఈ పోటీ వ్యాపార ప్రపంచంలో మహిళా ఆం(త్రప్రెన్యూర్స్ సాధికారతకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు 'ప్రపంచ మహిళా దినోత్సవం' వేళ వినిపిస్తున్నాయి. కంపెనీలు, ఇన్వెస్టర్లు.. మహిళల్ని చిన్నచూపు చూస్తున్నారని, పురుషులపట్ల పక్షపాత ధోరణిని అవలంభిస్తున్నారని తాజా ఓ రిసెర్చ్‌లో తేలింది.62 శాతం మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు ఈ అనుభవం ఎదురైందన్న సదరు రిసెర్చ్.. నిధుల సమీకరణ సవాల్‌గా పరిణమిస్తున్నదని చెప్పడం గమనార్హం. '2022, 2023 మధ్య మహిళా నేతృత్వంలోని స్టార్టప్‌లు సేకరించిన నిధులు 2.4 బిలియన్ డాలర్ల నుంచి 480 మిలియన్ డాలర్లకు పడిపోవడం ఇందుకు నిదర్శనం' అని పిక్‌మైవర్క్ సహవ్యవస్థాపకురాలు కాజల్ మాలిక్ తెలిపారు. కాగా, 'అత్యుత్తమ సంస్థల్లో మహిళల ప్రాతినిథ్యం 2021తో పోల్చితే 2023లో 21 నుంచి 26 శాతానికి పెరిగింది.సామాజిక, ఆర్థికపరమైన అవరోధాలను అధిగమించేలా

మరింత చేయూతనందిస్తే మహిళా ఉద్యోగులు మరెన్నో విజయాలను సాధించగలరు' అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈవో యశస్విని రామస్వామి అన్నారు. 'మహిళా ఉద్యోగులను కంపెనీలు కూడా ప్రోత్సహించాలి. వారి వృత్తిగత లక్ష్యాల సాధనకు తగినవిధంగా సహకరిస్తూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నది' అని యెస్‌మేడమ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆకాంక్ష వైష్ణోయ్ అన్నారు.పెరిగిన మహిళా డైరెక్టర్లుగడిచిన ఐదేండ్లకుపైగా కాలంలో దేశంలోని ఆయా కంపెనీల్లోని బోర్డుల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య క్రమేణా పెరిగింది. ఈ క్రమంలోనే గత ఏడాది 18.3 శాతానికి వచ్చినట్టు శుక్రవారం విడుదలైన డెలాయిట్ నివేదిక స్పష్టం చేసింది. 2018లో ఇది 13.8 శాతమే. 'వుమెన్ ఇన్ ది బోర్డ్‌రూమ్: ఏ గ్లోబల్ పర్‌స్పెక్టివ్' పేరిట ఈ రిపోర్టు విడుదలైంది. అయితే ప్రపంచ సగటు 23.3 శాతంగా ఉన్నది.కాగా, 50 దేశాల్లోని 18,000లకుపైగా సంస్థల బోర్డులను విశ్లేషించి ఈ నివేదికను డెలాయిట్ రూపొందించింది. ఇందులో 400 భారతీయ కంపెనీల బోర్డులనూ పరిశీలించారు. ఇదిలావుంటే 2018తో పోల్చితే 2023లో మహిళా సీఈవోలు 3.4 శాతం నుంచి 5.1 శాతానికి పెరిగారు. రంగాలవారీగా అత్యధికంగా దేశీయ లైఫ్‌సైన్సెస్-హెల్త్‌కేర్ సంస్థల్లోనే మహిళా డైరెక్టర్లు 21.3 శాతంగా ఉన్నారు.

రెండో స్థానంలో టెక్నాలజీ, మీ డియా, టెలీకమ్యూనికేషన్స్ కంపెనీల బోర్డుల్లో మహిళలు 20.5 శాతంగా ఉన్నారు. ఆ తర్వాత కన్స్యూమర్ బిజినెస్ (19.7 శాతం), తయారీ (17.4 శాతం), ఆర్థిక సేవల (16.9 శాతం) సంస్థలున్నట్టు డెలాయిట్ ఈ నివేదికలో పేర్కొన్నది.

స్థిరాస్తి బాగుంటేనే రాష్ట్రాభివృద్ధి : మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : స్థిరాస్తి రంగం బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి జోరుగా సాగుతుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ క్రెడాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైటెక్స్ వేదికగా 13వ ఎడిషన్ ప్రాపర్టీ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పా రు.రిజిస్ట్రేషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట నిజమేనని, ఈ విషయంలో బిల్డర్లు తమ అనుభవాలను సలహాలు, సూచనల రూపంలో ఇస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని 360 డిగ్రీలలో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్, పాతబస్తీలో మెట్రో విస్తరణతోపాటు రాబో యే రోజుల్లో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాను మరింత పెంచుతామని తెలిపారు.ఇన్నర్ రింగు, ఔటర్ రింగు,

రీజినల్ రింగు రోడ్డులకు అనుసంధానంగా రేడియల్ రోడ్లు, లింకు రోడ్లు, అప్రోచ్ రోడ్లతో రహదారులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తమది ఫ్రెండ్లీ సర్కార్ అని, రియల్టర్లు అని, వ్యాపారులు అని వేర్వేరుగా చూడబోమని అన్నారు. ధరణిలో పెండింగ్‌లో దాదాపు తొమ్మిది లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, రెవెన్యూ లొసుగులను తొలగించి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్ర ప్రగతికి నిర్మాణ రంగం వెన్నెముకలా పనిచేస్తున్నదని, ప్రభుత్వ ప్రోత్సాహం ఉండాలని ఆశిస్తున్నామని క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకునే పాలసీలో బిల్డర్ల తరపున సలహాలు, సూచనలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీలో రెరా అనుమతించిన 100కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, ఐసీబీసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, క్రెడాయ్ ప్రతినిధులు గుమ్మి రాంరెడ్డి, రామకృష్ణారావు, జైదీప్‌రెడ్డి, జగన్నాథరావు, కొత్తపల్లి రాంబాబు, బీ ప్రదీప్‌రెడ్డి, అధ్యక్షుడు పాల్గొన్నారు.

వచ్చే గురు లేదా శుక్రవారాల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్.!

హైదరాబాద్ :వచ్చే గురు లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం జమ్ముకశ్మీర్‌కు వెళ్లనుంది. సోమవారం నుంచి బుధవారం కేంద్ర ఎన్నికల బృందం జమ్ముకశ్మీర్‌లో పర్యటించనుంది. బుధవారం జమ్ముకశ్మీర్ పర్యటన ముగియగానే గురు లేదా శుక్రవారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. దాంతో జమ్ముకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కూడా సాధ్యమో కాదో పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు కేంద్ర ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లో పర్యటించనుంది.ఎన్నికల షెడ్యూల్

విడుదలవడంతోనే దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి రానుంది. కాబట్టి పార్టీలు, ప్రభుత్వాలు హామీలు ఇవ్వడంగానీ, ప్రాజెక్టులు ప్రారంభించడంగానీ ఈలోపే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాగా జమ్ముకశ్మీర్లో చివరగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత కేంద్రం జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దుచేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లధఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

అయితే, ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ కుప్పలుతెప్పలుగా దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు గత ఏడాది డిసెంబర్ విచారణ జరిపింది. జమ్ముకశ్మీర్‌లో 2024 సెప్టెంబర్‌లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. అదేవిధంగా సాధ్యమైనంత త్వరగా జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని కేంద్రానికి సూచించింది.

లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : మాయావతి

హైదరాబాద్ :లోక్‌సభ ఎన్నికలపై బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి కీలక ప్రకటన చేశారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఆ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆమె ప్రకటించారు. దీంతో థర్డ్ ఫ్రంట్, ఇతర పార్టీలతో పొత్తులపై సాగుతున్న ఊహాగానాలకు తెరదించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా మాయావతి ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఎస్పీ పూర్తి సన్నద్ధతతో, బలంతో ఎన్నికల్లో పోరాడుతోందని మాయావతి స్పష్టం చేశారు.ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు పుకార్లపై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తూ మీడియా తన

విశ్వసనీయతను కోల్పోకూడదని.. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. అయితే రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. బహుజనుల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీఎస్పీ దృఢ నిర్ణయం తీసుకుందన్నారు.

హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు..

ఇవీ డిటైల్స్..!

న్యూఢిల్లీ :దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్స్ ఇండియా తన ఎస్‌యూవీ క్రెటా ఎన్ లైన్ కారును ఈ నెల 11న భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ నేపథ్యంలో హ్యుండాయ్ డీలర్ల వద్దకు క్రెటా ఎన్ లైన్ కార్లు వచ్చి చేరుతున్నాయి. ఆసక్తి గల కస్టమర్లు రూ.25 వేలు టోకెన్ సొమ్ము చెల్లించి 2024 క్రెటా ఎన్ లైన్ బుక్ చేసుకోవచ్చు. కస్టమర్లు ఆన్‌లైన్‌లోగానీ, హ్యుండాయ్ సిగ్నేచర్ డీలర్‌షిప్‌ల వద్ద గానీ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 2024 హ్యుండాయ్ క్రెటా కారు ధరలు రూ.11 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.20.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ధర పలుకు తాయి. అయితే, క్రెటా ఎన్ లైన్ కార్ల ధరలు సుమారు రూ.19-20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయని భావిస్తున్నారు.డబ్ల్యూఆర్‌సీ కార్ల స్ఫూర్తితో క్రెటా ఎన్ లైన్ డిజైన్ చేసినట్లు హ్యుండాయ్ తెలిపింది. ఎన్ లైన్ ఎంబ్లమ్‌తోపాటు న్యూ స్పోర్టీ ఫ్రంట్ గ్రిల్లె, రెడ్ అసెంట్స్‌తోపాటు అగ్రెస్సివ్ ఫ్రంట్ బంపర్, న్యూ సైడ్ స్కర్ట్స్, ఎన్ లైన్ బ్యాడ్జింగ్‌తోపాటు 18-అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, రెడ్ ఫ్రంట్ బ్రేక్ కాలిపర్స్ జత చేశారు.

స్పోర్టీ డిజైన్‌తో రేర్‌లో ట్విన్ టిప్ ఎగ్జాస్ట్, స్టాండర్డ్ క్రెటా కంటే స్పోర్టియర్‌గా, రాస్పియర్‌గా ఉంటుంది. హ్యాండిల్ బెటర్ కోసం సస్పెన్షన్ సెటప్ ఉంటుంది.42 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు, 70కి పైగా అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లతో హ్యుం డాయ్ క్రెటా ఎన్ లైన్ వస్తున్నది. హిల్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 6-ఎయిర్ బ్యాగ్స్, 360-డిగ్రీ పార్కింగ్ కెమెరా తదితర ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ కారు 1.5 లీటర్ల టర్బో చార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ 5500 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 158 బీహెచ్‌పీ విద్యుత్, 1500-3500 ఆర్పీఎం వద్ద 253 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఇంజిన్ గేర్‌బాక్స్ 6-స్పీడ్ యూనిట్ లేదా 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ యూనిట్ ఉంటుంది. ఇప్పటికైతే క్రెటా ఎన్ లైన్ ఇంజిన్ 7-స్పీడ్ డీసీటీతో వస్తున్నది.హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఇంటీరియర్ డిజైన్ మరింత స్పోర్టీ టచెస్ కలిగి ఉంటుంది. త్రీ-స్పోక్ స్టీరింగ్ వీల్ అండ్ గేర్ లివర్ విత్ లెదర్ రాప్డ్ రెడ్ స్టిచింగ్ ఉంటుంది. ఎంపిక చేసిన ఎన్-లైన్ వర్షన్లలో మాత్రమే న్యూ గేర్ లివర్ అమరుస్తారు. ఇంటీరియర్ సెటప్ బ్లాక్ అండ్ రెడ్ థీమ్‌తో ఫినిష్ చేశారు. డాష్ బోర్డు సైతం రెడ్ బెజెల్‌తోపాటు ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉంటుందని భావిస్తున్నారు.

ఎక్స్ టీవీ యాప్‌ను తీసుకురాబోతున్న ఎలాన్ మస్క్..!

యూట్యూబ్‌కి పోటీగా..!



న్యూఢిల్లీ :ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శనివారం కీలక ప్రకటన చేశారు. త్వరలో ఎక్స్ టీవీ యాప్‌ను లాంచ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గతంలో ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చిన విషయం తెలిసిందే. అమెజాన్, శాంసంగ్ యూజర్లు ఎక్కువ నిడివి ఉన్న వీడియోలు చూసేందుకు వీలుగా ఈ యాప్‌ను లాంచ్ చేయబోతున్నట్లుగా మస్క్ వెల్లడించారు. ఓ సోషల్‌మీడియా యాజర్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.ఎలాన్ మస్క్ టీవీ యాప్ రెండు కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నది. ఎలాన్ మస్క్ తీసుకురాబోయే ఎక్స్ టీవీ యాప్ య్యూటూబ్‌తో పోటీ పడనుందని భావిస్తున్నారు. ఎక్స్ టీవీ యాప్ వచ్చేవారం విడుదలవనున్నది. ఈ యాప్ యూట్యూబ్‌ను పోలి ఉండనున్నది. ఎలోన్ మస్క్ ఎక్స్ యాప్‌కు చెందిన వీడియోలను టీవీ యాప్ ద్వారా టీవీకి పంపాలని యోచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి సమూలంగా మార్పులను చేస్తూ వస్తున్నారు. ట్విట్టర్‌ను ఎక్స్‌గా మార్చారు.

అలాగే, ఎక్స్‌ను ప్రస్తుతం ఎవ్రీథింగ్ యాప్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఫోన్ నంబర్‌తో సంబంధం లేకుండా ఎక్స్ నుంచి నేరుగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే ఫీచర్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు.కొద్దిరోజుల కింద న్యూస్ ఛానెల్‌కు చెందిన ప్రముఖ యాంకర్‌తో ఒప్పందం చేసుకున్నారు. యూట్యూబ్‌కి పోటీగా ఎలాన్ మస్క్ ఎక్స్ టీవీ యాప్‌ను విడుదల చేయనుండగా.. అయితే, తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి రానున్నది. ప్రపంచవ్యాప్తంగా అన్ని స్మార్ట్ డివైజెస్‌లో యూట్యూబ్ డిఫాల్ట్‌గా వస్తున్నది.

భారీగా పెరగనున్న బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు..

ఎంతంటే?

న్యూఢిల్లీ : బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు భారీగా పెరగనున్నాయి. వార్షిక జీతాన్ని 17 శాతం పెంచే ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు శుక్రవారం ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని 8 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం కల్పించే ఈ పెంపుతో బ్యాంక్‌లపై ఏడాదికి రూ. 8,284 కోట్ల భారం పడుతుంది. 2022 నవంబర్ నుంచి అమలయ్యేలా ఈ పెంపుదల ఉంటుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ వెల్లడించింది. వివరాలు:కొత్త వేతన ఒప్పందం ప్రకారం 8088 పాయింట్ల డీఏను, ఆపై వచ్చినదానిని విలీనపర్చిన తర్వాత కొత్త పే స్కేల్స్‌ను నిర్ణయించారు. -మహిళా ఉద్యోగులందరూ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేకుండానే నెలకు ఒక రోజు సిక్ లీవ్ తీసుకోవచ్చు.రిటైర్‌మెంట్ లేదా సర్వీసులో ఉండగా మరణిస్తే ఆ సమయానికి 255 రోజుల వరకూ ప్రివిలేజ్ లీవ్‌లను నగదుగా తీసుకోవచ్చు.రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్/ఫ్యామిలీ పెన్షన్‌కు అదనంగా మంత్లీ ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని చెల్లిస్తారు.ఐదు రోజులే పనిఅలాగే శనివారాలన్నింటికీ సెలవులుగా గుర్తించేందుకు అంగీకరించినట్టు తెలిపింది. అయితే 5 రోజుల పనిదినాలపై ప్రభుత్వ అంగీకారం కోసం చూస్తున్నట్టు పేర్కొంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పనిగంటల సవరణ ఉంటుందని కాన్ఫడరేషన్ వివరించింది. వేతన ఒప్పందంపై పీఎస్‌యూ బ్యాంక్ యాజమాన్యాల అసోసియేషన్ ఐబీఏ, ఉద్యోగుల యూనియన్లు యూఎఫ్‌బీయూ, ఏఐబీవోఏ, ఏఐబీఏఎస్‌ఎం, బీకేఎస్‌ఎంలు సంతకాలు చేసినట్టు ఐబీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ మెహతా ట్వీట్ చేశారు.

క్రైం బ్రాంచ్‌లో వైద్యురాలి మృతదేహం..

సూసైడ్ నోట్‌లో పోలీస్ అధికారి పేరు

అహ్మదాబాద్ : పోలీస్ క్రైం బ్రాంచ్ కార్యాలయంలో ఒక వైద్యురాలి మృతదేహాన్ని గుర్తించారు. ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుసుకున్నారు. లేడీ డాక్టర్ సూసైడ్ నోట్‌లో ఒక పోలీస్ అధికారి పేరు ఉందని పోలీసులు వెల్లడించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలోని బెంచ్‌పై ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. సమీపంలో సిరంజ్‌లు ఉండటంతో విష ఇంజక్షన్ ద్వారా ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించారు. మృతురాలిని డాక్టర్ వైశాలి జోషిగా గుర్తించారు. పీజీ రెసిడెంట్ డాక్టర్ అయిన ఆమె అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు తెలుసుకున్నారు. కాగా, డాక్టర్ వైశాలి బ్యాగ్‌లో 15 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు కనుగొన్నారు. క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వీకే ఖచర్ పేరు అందులో ఉందని తెలిపారు. ఐదేళ్లుగా సంబంధం ఉన్న ఆ

చిన్నమొత్తాలపై వడ్డీ యథాతథం..

లఎలాంటి మార్పులు లేవన్న కేంద్రం

న్యూఢిల్లీ : చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం యథాతథంగానే ఉంచాలని నిర్ణయించింది. ఏప్రిల్ 1తో మొదలయ్యే త్రైమాసికానికిగాను ఆయా స్కీములపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు ఉండబోవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీంతో జూన్ 30 వరకు వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉండనున్నాయి. కాగా, ప్రస్తుతం సుకన్య సమృద్ధి స్కీం వడ్డీరేటు 8.2 శాతంగా ఉన్నది. అలాగే మూడేండ్ల టర్మ్ డిపాజిట్‌పై వడ్డీరేటు 7.1 శాతం.ఇక ఎంతో ప్రజాదరణ కలిగిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై 7.1 శాతం, సేవింగ్స్ డిపాజిట్లకు 4 శాతం చొప్పున వడ్డీరేట్లు చెల్లిస్తున్నారు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)కు 7.5 శాతంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతంగా వడ్డీరేట్లున్నాయి. మంత్లీ ఇన్‌కమ్ స్కీం వడ్డీరేటు 7.4 శాతం. ఎక్కువగా పోస్టాఫీసుల ద్వారా నడుస్తున్న ఈ చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్ర ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి సమీక్షిస్తుందన్న విషయం తెలిసిందే.

ఇన్ఫోసిస్‌లో సుధా మూర్తి వాటా 5,600 కోట్లు

న్యూఢిల్లీ : తాజాగా రాజ్యసభకు నామినేట్ అయిన సుధా మూర్తికి ఐటీ దిగ్గ జం ఇన్ఫోసిస్‌లో రూ.5,600 కోట్ల విలు వైన 0.83 శాతం వాటా ఉన్నది. ఇన్ఫీ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి సతీమణి సుధా మూర్తి దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ అం శాలపై పలు పుస్తకాలు సైతం రాశారు. మూర్తి ట్రస్ట్‌కు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బీఎస్ఈకి ఇన్ఫోసిస్ సమర్పించిన షేర్‌హోల్డింగ్ వివరాల ప్రకారం సుధా మూర్తికి కంపెనీలో 3.45 కోట్ల షేర్లు ఉన్నాయి.గురువారంనాటి ఇన్ఫోసిస్ షేరు ముగింపు ధర రూ.1,695 మేరకు వాటి విలువ రూ.5,586.66 కోట్లు. నారాయణ మూర్తికి రూ.2,691 కోట్ల విలువైన 1.66 కోట్ల ఈక్విటీ షేర్లు ఉన్నాయి. మూర్తి దంపతుల కుమార్తె, బ్రిటన్ ప్రధాని రిషిసునక్ సతీమణి అక్షతా మూర్తికి ఇన్ఫోసిస్‌లో 1.07 శాతం వాటా (3.9 కోట్ల షేర్లు), కుమారుడు రోహన్ మూర్తికి 1.67 శాతం వాటా (6.08 కోట్ల షేర్లు) ఉన్నది.

కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌కు జెడ్ కేటగిరి భద్రత..!

న్యూఢిల్లీ : వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందు హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అప్నాదళ్ (ఎస్) నేత, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్‌కు జెడ్ కేటగిరీ భద్రత కల్పించినట్లు తెలుస్తున్నది. అంతకుముందు ఆమెకు వై కేటగిరీ భద్రత ఉండేది. ప్రస్తుతం హోం మంత్రిత్వ శాఖ ఆమె భద్రతను జెడ్ కేటగిరీకి పెంచింది.

జెడ్ కేటగిరీలో 22 మంది సిబ్బంది ఉంటారు. ఇందులో నలుగురు నుంచి ఆరుగురు ఎన్ఎస్‌జీ కమాండోలు, పోలీసులు ఉంటారు. ఈ భద్రతను ఢిల్లీ పోలీసులు, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కేటాయిస్తారు. భద్రతను పెంచుతూ హోం మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, అనుప్రియ పటేల్ భద్రత పెంపుపై ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు.

అరుణాచల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా..

అరుణాచల్ ప్రదేశ్ :అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో.. అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు.ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పంపించారు. బీజేపీలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు.ఈ నెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బీజేపీలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకుముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లొవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు.

పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ

న్యూఢిల్లీ : పాకిస్థాన్ దేశానికి 14వ అధ్యక్షుడిగా పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ సహ వ్యవస్థాపకుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. జర్దారీ పాకిస్థాన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఇది రెండోసారి. పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ సంయుక్తంగా పాకి స్థాన్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అధికార కూటమి తరఫున 68 ఏళ్ల ఆసిఫ్ అలీ జర్దారీ అధ్యక్ష పదవికి బరిలో నిలిచారు.జర్దారీ ప్రత్యర్థిగా సున్నీ ఇత్తేహద్ కౌన్సిల్ పార్టీకి చెందిన 75 ఏళ్ల మహ్మద్ ఖాన్ అచక్‌జాయ్ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. ఈ సంద ర్భంగా జరిగిన ఓటింగ్‌లో ఆసిఫ్ అలీ జర్దారీకి 255 ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి మహ్మద్ ఖాన్‌కు 119 ఓట్లు పడ్డాయి. వ్యాపారం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన జర్దారీ పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో భర్త.

వైస్సార్సీపీ అభ్యర్థులు

1 ఇచ్ఛాపురం – శ్రీమతి పిరియా విజయ
2 పలాస – శ్రీ సీదిరి అప్పలరాజు
3 టెక్కలి – శ్రీ దువ్వాడ శ్రీనివాస్
4 పాతపట్నం – శ్రీమతి రెడ్డి శాంతి
5 శ్రీకాకుళం – శ్రీ ధర్మాన ప్రసాద రావు
6 ఆమదాలవలస – శ్రీ తమ్మినేని సీతారాం
7 ఎచ్చెర్ల – శ్రీ గొర్లె కిరణ్ కుమార్
8 నరసన్నపేట – శ్రీ ధర్మాన కృష్ణ దాస్
9 రాజాం – శ్రీ తలే రాజేష్
10 పాలకొండ – శ్రీమతి విశ్వాసరాయి కళావతి
11 కురుపాం – శ్రీమతి పుష్పశ్రీవాణి పాముల
12 పార్వతీపురం – శ్రీ అలజంగి జోగారావు
13 సాలూరు – శ్రీ పీడిక రాజన్న దొర
14 బొబ్బిలి – శ్రీ శంబంగి వెంకట చిన అప్పల నాయుడు
15 చీపురుపల్లి – శ్రీ బొత్స సత్యనారాయణ
16 గజపతినగరం – శ్రీ బొత్స అప్పలనరసయ్య
17 నెల్లిమర్ల – శ్రీ బడ్డుకొండ అప్పల నాయుడు
18 విజయనగరం – శ్రీ వీరభద్ర స్వామి కోలగట్ల
19 శృంగవరపుకోట – శ్రీ కడుబండి శ్రీనివాసరావు
20 భీమిలి – శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు
21 విశాఖపట్నం తూర్పు – శ్రీ ఎంవివి సత్యనారాయణ
22 విశాఖపట్నం దక్షిణ – శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్
23 విశాఖపట్నం ఉత్తరం – శ్రీ కేకే రాజు
24 విశాఖపట్నం పశ్చిమం – శ్రీ అడారి ఆనంద్
25 గాజువాక – శ్రీ గుడివాడ అమర్నాథ్
26 చోడవరం – శ్రీ కరణం ధర్మశ్రీ
27 మాడుగుల – శ్రీ బూడి ముత్యాలనాయుడు
28 అరకులోయ – శ్రీ రేగం మత్స్య లింగం
29 పాడేరు – శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు
30 అనకాపల్లి – శ్రీ మలసాల భారత్ కుమార్
31 పెందుర్తి – శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజ్
32 ఎలమంచిలి – ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు
33 పాయకరావుపేట – శ్రీ కంబాల జోగులు
34 నర్సీపట్నం – శ్రీ పెట్ల ఉమా శంకర గణేష్
35 తుని – శ్రీ దాడిశెట్టి రాజా
36 ప్రత్తిపాడు (కాకినాడ) – శ్రీ పర్వత పూర్ణ చంద్ర వర ప్రసాద్
37 పిఠాపురం – శ్రీమతి వంగా గీత
38 కాకినాడ రూరల్ – శ్రీ కురసాల కన్నబాబు
39 పెద్దాపురం – శ్రీ దవులూరి దొరబాబు
40 అనపర్తి – శ్రీ సత్తి సూర్యనారాయణ రెడ్డి
41 కాకినాడ సిటీ – శ్రీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి
42 రామచంద్రపురం– శ్రీ పిల్లి సూర్యప్రకాష్
43 ముమ్మిడివరం – శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్
44 అమలాపురం – శ్రీ పినిపె విశ్వరూప్
45 రాజోలు – శ్రీ గొల్లపల్లి సూర్యారావు
46 గన్నవరం (కోనసీమ) – శ్రీ విప్పర్తి వేణుగోపాల్
47 కొత్తపేట – శ్రీ చిర్ల జగ్గిరెడ్డి
48 మండపేట – శ్రీ తోట త్రిమూర్తులు
49 రాజానగరం – శ్రీ జక్కంపూడి రాజా
50 రాజమండ్రి సిటీ – శ్రీ మార్గాని భరత్
51 రాజమండ్రి రూరల్ – శ్రీ చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణా
52 జగ్గంపేట – శ్రీ తోట నరసింహం
53 రంపచోడవరం – శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి
54 కొవ్వూరు – శ్రీ తలారి వెంకట్రావ్
55 నిడదవోలు – శ్రీ జి. శ్రీనివాస్ నాయుడు
56 ఆచంట – శ్రీ చెరుకువాడ శ్రీరంగనాధ రాజు

57 పాలకొల్లు – శ్రీ గుడాల శ్రీహరి గోపాలరావు
58 నరసాపురం – శ్రీ ముదునూరి ప్రసాద రాజు
59 భీమవరం – శ్రీ గ్రంధి శ్రీనివాస్
60 ఉండి – శ్రీ పివివిఎల్ నరసింహ రాజు
61 తణుకు – శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు
62 తాడేపల్లిగూడెం – శ్రీ కొట్టు సత్యనారాయణ/ఈలి నాని
63 ఉంగుటూరు – శ్రీ పుప్పాల శ్రీనివాసరావు
64 దెందులూరు – శ్రీ అబ్బయ్య చౌదరి కొఠారి
65 ఏలూరు – శ్రీ ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్
66 గోపాలపురం – తానేటి వనతి
67 పోలవరం – శ్రీ తెల్లం రాజ్య లక్ష్మి
68 చింతలపూడి – విజయరాజు
69 తిరువూరు – నల్లగట్ల స్వామిదాసు
70 నూజివీడు మేకా – వెంకట ప్రతాప్ అప్పారావు
71 గన్నవరం – శ్రీ వల్లభనేని వంశీ
72 గుడివాడ – శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు
73 కైకలూరు – శ్రీ దూలం నాగేశ్వరరావు
74 పెడన – శ్రీ ఉప్పల రాము
75 మచిలీపట్నం – శ్రీ పేర్ని కృష్ణమూర్తి
76 అవనిగడ్డ – శ్రీ రమేష్ బాబు సింహాద్రి
77 పామర్రు – శ్రీ అనిల్ కుమార్ కైలే
78 పెనమలూరు – శ్రీ జోగి రమేష్
79 విజయవాడ వెస్ట్ – శ్రీ షేక్ అసిఫ్
80 విజయవాడ సెంట్రల్ – శ్రీ వెల్లంపల్లి శ్రీనివాస్
81 విజయవాడ తూర్పు – శ్రీ దేవినేని అవినాష్
82 మైలవరం – శ్రీ సర్నాల తిరుపతి రావు
83 నందిగామ – శ్రీ మొండితోక జగన్ మోహన రావు
84 జగ్గయ్యపేట – శ్రీ ఉదయభాను సామినేని
85 పెదకూరపాడు – శ్రీ నంబూరు శంకరరావు
86 తాడికొండ – శ్రీమతి మేకతోటి సుచరిత
87 మంగళగిరి – శ్రీమతి మురుగుడు లావణ్య
88 పొన్నూరు – శ్రీ అంబటి మురళి కృష్ణా

89 వేమూరు – శ్రీ వరుకూటి అశోక్ బాబు
90 రేపల్లె – శ్రీ డా.ఈవూరు గణేష్
91 తెనాలి – శ్రీ అన్నాబత్తుని శివ కుమార్
92 బాపట్ల – శ్రీ కోన రఘుపతి
93 ప్రత్తిపాడు – శ్రీ బాలసాని కిరణ్ కుమార్
94 గుంటూరు వెస్ట్ – శ్రీమతి విడదల రజిని
95 గుంటూరు తూర్పు – శ్రీమతి షాక్ నూరి ఫాతిమా
96 చిలకలూరిపేట – శ్రీ కావటి మనోహర్ నాయుడు
97 నరసరావుపేట – శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి
98 సత్తెనపల్లె – శ్రీ అంబటి రాంబాబు
99 వినుకొండ – శ్రీ బొల్లా బ్రహ్మ నాయుడు
100 గురజాల – శ్రీ కాసు మహేష్ రెడ్డి
101 మాచర్ల – శ్రీ రామకృష్ణా రెడ్డి పిన్నెల్లి
102 యర్రగొండపాలెం – శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్
103 దర్శి – బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
104 పర్చూరు – యడం బాలాజీ
105 అద్దంకి – శ్రీ పాణెం హనిమిరెడ్డి
106 చీరాల – కరణం బలరాం/వెంకట్
107 సంతనూతలపాడు – శ్రీ మేరుగు నాగార్జున
108 ఒంగోలు – శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి
109 కందుకూరు – శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్
110 కొండపి – శ్రీ ఆదిమూలపు సురేష్
111 మార్కాపురం – శ్రీ అన్నా రాంబాబు
112 గిద్దలూరు – శ్రీ కుందూరు నాగార్జున రెడ్డి
113 కనిగిరి – శ్రీ దద్దాల నారాయణ యాదవ్
114 కావలి – శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి
115 ఆత్మకూర్ – శ్రీ మేకపాటి విక్రమ్ రెడ్డి
116 కోవూరు – శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి
117 నెల్లూరు సిటీ – శ్రీ ఎండీ ఖలీల్ అహ్మద్
118 నెల్లూరు రూరల్ – శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి
119 సర్వేపల్లి – శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి
120 గూడూరు – శ్రీ మేరిగ మురళి

121 సూళ్లూరుపేట – శ్రీ కిలివేటి సంజీవయ్య
122 వెంకటగిరి – శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి
123 ఉదయగిరి – శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి
124 బద్వేల్ – శ్రీమతి దాసరి సుధ
125 రాజంపేట – శ్రీ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి
126 కడప – శ్రీ ఎస్.బి అంజద్ బాషా
127 రైల్వే కోడూరు – శ్రీ కొరముట్ల శ్రీనివాసులు
128 రాయచోటి – శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి
129 పులివెందుల – శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి
130 కమలాపురం – శ్రీ పోచిమారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి
131 జమ్మలమడుగు –శ్రీ మూలే సుధీర్ రెడ్డి
132 ప్రొద్దుటూరు – శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి
133 మైదుకూరు – శ్రీ రఘురామిరెడ్డి సెట్టిపల్లి
134 ఆళ్లగడ్డ – శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి
135 శ్రీశైలం – శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి
136 నందికొట్కూరు – శ్రీ డా. సుధీర్ దారా
137 కర్నూలు – శ్రీ ఎం డి ఇంతియాజ్
138 పాణ్యం – శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి
139 నంద్యాల – శ్రీ శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి
140 బనగానపల్లె – శ్రీ కాటసాని రామి రెడ్డి
141 డోన్ – శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్
142 పత్తికొండ – శ్రీమతి కంగాటి శ్రీదేవి
143 కోడుమూరు – శ్రీ డా. సతీష్
144 ఎమ్మిగనూరు – శ్రీమతి బుట్టా రేణుక
145 మంత్రాలయం – శ్రీ వై బాలనాగి రెడ్డి
146 ఆదోని – శ్రీ వై.సాయి ప్రసాద్ రెడ్డి
147 ఆలూరు – శ్రీ బూసినే విరుపాక్షి
148 రాయదుర్గం – శ్రీ మెట్టు గోవింద రెడ్డి
149 ఉరవకొండ – శ్రీ వై విశ్వేశ్వర రెడ్డి
150 గుంతకల్లు – శ్రీ వై.వెంకటరామ రెడ్డి
151 తాడిపత్రి – శ్రీ కె. పెద్దా రెడ్డి
152 శింగనమల – శ్రీ ఎం వీరాంజనేయులు
153 అనంతపురం అర్బన్ – శ్రీ అనంత వెంకటరామి రెడ్డి
154 కళ్యాణదుర్గం – శ్రీ తలారి రంగయ్య
155 రాప్తాడు – శ్రీ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
156 మడకశిర – శ్రీ ఈర లక్కప్ప
157 హిందూపురం – శ్రీమతి టి.ఎన్ దీపిక
158 పెనుకొండ – శ్రీమతి కె. వి. ఉషశ్రీ చరణ్
159 పుట్టపర్తి – శ్రీ దుద్దుకుంటా శ్రీధర్ రెడ్డి
160 ధర్మవరం – శ్రీ కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి
161 కదిరి – శ్రీ మక్బుల్ అహ్మద్
162 తంబళ్లపల్లె – శ్రీ పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి
163 పీలేరు – శ్రీ చింతల రామచంద్రా రెడ్డి
164 మదనపల్లె – శ్రీ నిస్సార్ అహ్మద్
165 పుంగనూరు – శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
166 చంద్రగిరి – శ్రీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
167 తిరుపతి – శ్రీ భూమన అభినయ్ రెడ్డి
168 శ్రీకాళహస్తి – శ్రీ బియ్యపు మధుసూధన్ రెడ్డి
169 సత్యవేడు – శ్రీ నూకతోటి రాజేష్
170 నగరి – శ్రీమతి ఆర్.కె రోజా
171 గంగాధర నెల్లూరు – శ్రీ మతి లక్ష్మి కృప
172 చిత్తూరు – శ్రీ ఎం విజయానంద రెడ్డి
173 పూతలపట్టు – శ్రీ డా. సునీల్ కుమార్
174 పలమనేరు – శ్రీ ఎన్. వెంకటే గౌడ
175 కుప్పం – శ్రీ కే ఆర్ జే భరత్

అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

50శాతం మేరకు అభ్యర్థుల ఎంపికలో మార్పులు

ఎస్సీ,ఎస్టీ, బిసిలకు జాబితాలో పెద్దపీట

ఇంత ధైర్యంగా మార్పు చేయడం మాకే సాధ్యం

అబ్యర్థుల జాబితా విడుదల సందర్బంగా సిఎం జగన్ ప్రకటన

కడప,మార్చి16: వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అని వైకాపా అధినేత, సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం ఎంతో చేశాం. వారికి ఎంతో సామాజిక న్యాయం చేసినా అది కూడా నాకు సంతృప్తిని ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇంత ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాను అని అన్నారు. ఇడుపులపాయలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈరోజు విడుదల చేస్తున్న ఈ జాబితాలో 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన పేర్లు ఉన్నాయన్నారు. అంతకుముందు ఇడుపులపాయలో తన తండ్రి వైఎస్ సమాధి వద్ద జగన్ ప్రార్థనలు చేశారు. ఇందులో ఒకే ఒక అనకాపల్లి ఎంపీ స్థానం ఒక్కటి పెండింగ్ పెట్టాం. మిగతావి లిస్ట్ అనౌన్స్ అయినట్లే. ఎప్పుడూ చూడని విధంగా సామాజిక న్యాయం చేశామని తెలిపారు. చేతల్లో కూడా చేసి చూపించగలిగాం దేవుడి దయతో అని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ పేర్కొన్నారు. 50 శాతం కచ్చితంగా నా అని సంబోధిస్తూ ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు కచ్చితంగా అమలయ్యేలా చట్టం చేసిన ప్రభుత్వం మనది అన్నారు. మొత్తం ఈరోజు 200 స్థానాలకు గానూ 100 స్థానాలు అంటే 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చాం అన్నారు. నా అని పిలుచుకుంటూ 50 శాతం సీట్లు ఏకంగా వీరికే ఇవ్వగలగడం ఇది చరిత్రలో, ఆంధ్ర రాష్ట్ర హిస్టరీలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఘట్టంగా పేర్కొన్నారు. ఏకంగా 59 స్థానాలు బీసీలకే కేటాయింపులు చేశామన్నారు. 175 అసెంబ్లీ స్థానాలకు 48 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు గానూ 11 స్థానాలుబీసీలకే కేటాయింపులు జరిగింది.మహిళలకు ఇంతకుముందుకన్నా బెటర్‌గా చేశాం. అయినా ఇది కూడా నాకు సంతృప్తిని కలిగించడం లేదు. వచ్చే ఎన్నికలు వచ్చే సరికి ఇంకా వేగంగా అడుగులు వేయించే కార్యక్రమం చేస్తున్నాం. 200 స్థానాలకు 22 స్థానాలు అంటే 12 శాతం అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. లాస్ట్ టైమ్ కన్నా బెటర్‌గా చేశాం, 19ఇస్తే ఈసారి 24 దాకా తీసుకుపోగలిగాం. ఇది కూడా ఒక విశేషం అనే చెప్పాలి. వచ్చే ఎన్నికలు వచ్చేటప్పటికి ఇంకా పెద్ద సంఖ్యలో నంబర్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. ఏకంగా 77 శాతం మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు.. గ్రాడ్యుయేట్లు, ఆపై చదువులు చదివిన వారు.ఎమ్మెల్యేలకు సంబంధించి 175 మంది ఎమ్మెల్యేల కు గానూ 75 శాతం గ్రాడ్యుయేట్లు, ఆ పై చదువులు చదివిన వారిని మనం ఎంపిక చేయగలిగాం. మైనార్టీలకు ఇంతకు ముందు 5 స్థానాలిస్తే ఇవాళ 7 స్థానాలకు పెంచగలిగాం. మొత్తం మీద 50 శాతం నా నా నా అని పిలుచుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుందని చెబుతున్నా.

ఈ ఎన్నికల్లో దాదాపు 81 స్థానాల్లో ఎమ్మెల్యేల మార్పు, 18 ఎంపీ స్థానాల మార్పు జరిగింది. దాదాపుగా 50 శాతం స్థానాల్లో మార్పులు చేశాం. ఇది కూడా చరిత్రలో నిలిచిపోయే ఘట్టమే. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చేమో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాని జగన్ వివరించారు. మార్పు కాబడిన వారికి, టికెట్ రాని వారికి మనస్ఫూర్తిగా చెబుతున్నా. రాబోయే రోజుల్లో దేవుడి దయతో, ప్రజలందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాళ్లందరికీ సముచిత స్థానం ఇస్తూ ఏదో ఒక రూపంలో దగ్గరకు తీసుకునే కార్యక్రమం జరుగుతుందని వాళ్లందరికీ భరోసా ఇస్తున్నా. కనీవినీ ఎరుగని విప్లవాత్మక మార్పులతో ఈ ఐదు సంవత్సరాల పాలన జరిగింది. రూ.2.70 లక్షలకోట్లు నేరుగా బటన్ నొక్కడం, ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్లి పోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఎప్పుడూ చూడలేదు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం.
సినిమా
ఆదివారం, మార్చి 17 2024

వెబ్ సిరీస్ చూసి ఎమోషనల్ అయిన మహేష్ బాబు..

ఇంతకీ ఏ సిరీస్ అంటే.?



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్' ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు.ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వెబ్ సిరీస్ చూసి ఎమోషనల్ అయిన మహేష్ బాబు.. ఇంతకీ ఏ సిరీస్ అంటే.? బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్' ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు.

'పుష్ప ది రూల్'..

ఆ ఒక్క ఎపిసోడ్ కోసం రూ. 50 కోట్లు!

ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాండ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.

సెన్సార్ కంప్లీట్ చేసుకున్న వెన్నెల

కిషోర్ 'చారి 111'

టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111' తమిళ ముద్దుగుమ్మ సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టీజీ కీర్తికుమార్) ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 01న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ వేగం పెంచారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది.ఇది లావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. మరోవైపు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైనట్లు చిత్రబృందం ప్రకటించింది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. టెర్రరిజంకు చెందిన ఒక సీక్రెట్ గ్రూప్ ఇండియాలో కోవర్ట్ ఏజెన్సీని స్టార్ట్ చేయాలనీ చూస్తుంది. ఒకవేళ అది స్టార్ట్ అయితే దేశానికి ప్రమాదం. ఇక ఇది కనిపెట్టే సీక్రెట్ స్పైగా ఏజెంట్‌గా వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో స్పై ఏజెన్సీ హెడ్?గా కనిపించనున్నారు.

వార్తలు నిజమేనా? నిర్ణయాలు వేగవంతంగా తీసుకోవడంలో మాస్టర్

నందమూరి బాలకృష్ణ

నిర్ణయాలు వేగవంతంగా తీసుకోవడంలో మాస్టర్ నందమూరి బాలకృష్ణ. కథ నచ్చితే దర్శకుడికి అనుభవం లేకపోయినా అవకాశాలిచ్చేస్తారాయన. దానికి చాలా ఉదాహరణలున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాలయ్య వార్తలకున్నంత డిమాండ్ ఎవరికీ లేదు. ఆయన విజయాలే దానికి కారణం కావొచ్చు. రేటింగులకోసం ఏదో ఒక బాలయ్య వార్తని వండి వార్చేయడం నెటిజన్స్‌కి పరిపాటైపోయింది. రీసెంట్‌గా బాలయ్యకు సంబంధించిన రెండు వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. 'శ్యామ్‌సింగరాయ్' దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కథను బాలయ్య ఓకే చేశారనేది అందులో తొలి వార్త. బాలయ్యకోసం 'శ్యామ్ సింగరాయ్' తరహాలో పీరియాడిక్ నేపథ్యంతో రాహుల్ కథను తయారు చేశాడని, ఆ కథ బాలయ్యకు కూడా బాగా నచ్చడంతో ఆయన ప్రొసీడ్ అన్నారని, ప్రస్తుతం చేస్తున్న బాబీ సినిమా పూర్తవ్వగానే బాలయ్య ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారనేది

ఆ వార్త సారాంశం. ఇక రెండో వార్త విషయానికొస్తే.. మోహన్‌బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'లో బాలయ్య కూడా భాగం కానున్నారట. ఇందులో ఇప్పటికే మోహన్‌లాల్, ప్రభాస్, శివరాజ్‌కుమార్ నటిస్తున్నారని చిత్రబృందం ప్రకటించింది.

'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' ఓటీటీ డేట్ వచ్చేసింది..

aha
అంబాజీపేట మ్యారేజి బ్యాండు
PREMIERES MARCH 01

స్ట్రీమింగ్ ఎప్పుడంటే

టాలీవుడ్ నటుడు, కలర్‌ఫోటో ఫేమ్ సుహాస్ హీరోగా నటించిన తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' . దుశ్యంత్ కటికినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా. శివాని నగరం హీరోయిన్‌గా నటిచింది. రూరల్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 02న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.15 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక బాక్సా ఫీస్ వద్దఅలరించిన ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమయ్యింది.ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా మార్చి 01 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమాలో సుహాస్ హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా కనిపించాడు.

మూడు హిస్టారికల్ వెబ్ సిరీస్‌లతో వస్తున్న 'జై భోలో తెలంగాణ' దర్శకుడు

టాలీవుడ్ దర్శకుడు ఎన్. శంకర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'ఎన్‌కౌంటర్, 'శ్రీరాములయ్య', 'జయం మనదేరా', 'ఆయుధం', 'భద్రాచలం', జై భోలో తెలంగాణ' వంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించి మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అయితే చాలా రోజుల తర్వాత ఎన్.శంకర్ వెబ్ సిరీస్‌లతో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఎన్.శంకర్ టీవీ అండ్ ఫిల్మ్ స్టూడియో' బ్యానర్‌లో ఆయన నిర్మాతగా, దర్శకత్వ పర్యవేక్షణలో చారిత్రాత్మక కథాంశాలతో రూపొందనున్న మూడు వెబ్‌సిరీస్‌ల విశేషాలు గురించి ఎన్.శంకర్ తెలియజేశారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. తెలంగాణ సాయిధ పోరాటంలో ప్రజలే సైనికులుగా యుద్ధం చేయాల్సి వచ్చిన పరిస్థితులు, భూస్వామ్య వ్యవస్థలో సామాన్యుల మీద జరిగిన దాడులు.. ప్రజలు, ముఖ్యంగా మహిళల ప్రతిఘటన మొదలుకుని, తెలంగాణ ప్రాంతం ఇండియన్ యూనియన్‌లో కలవబడటం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత జరిగిన పరిణామాలు, పాలకుల నిర్ణయాలు.. రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రజల తరఫున ఉద్యమాలు, విప్లవపార్టీల భావజాలంతో పాటు, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన పోరాటాల కొనసాగింపుగా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, జరిగిన పోరాట నేపథ్యంలో జరిగిన ఎన్నో ఉద్యమాలు, వాటిలో జరిగిన ఆటుపోట్లు గురించి.. ప్రజల కోణంలో అర్థవంతంగా, చూపించాలనే సంకల్పంతో ఈ వెబ్‌సిరీస్‌కు శ్రీకారం చుడుతున్నాం. దీనికి సంబంధించిన షూటింగ్ పనులు అక్టోబర్ నుంచి మొదలవుతుంది.మహాత్మ జ్యోతీరావు పూలే స్ఫూర్తితో.. రెండవ వెబ్‌సిరీస్‌మహాత్మ జ్యోతీరావు పూలే అనుభవాలు, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, సంఘర్షణలు

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written